క్లుప్తంగా

కుటీర నిర్మాణానికి విరాళం



నర్సింహులపేట: మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ సన్నిధిలో నిర్మాణం చేస్తున్న అయ్యప్పస్వామి కుటీర నిర్మాణానికి శనివారం భారీగా విరాళంను అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన ది ఇందిరాగాంధీ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన సంకూరి జయప్రకాశ్ కుటీర నిర్మాణానికి రూ.1,08,000, అయ్యప్ప మాల ధారులకు 41రోజులకు అన్నదానానికి రూ.1,00,116, పాత్రికేయుడు పగిడిమర్రి సూర్యనారాయణ రూ.75,116 అందజేశారు. గ్రామానికి చెందిన ఎనగండ్ల కృష్ణారెడ్డి సమక్షంలో చెక్కులను అందజేశారు.

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు విద్యార్థులు



తొర్రూరు: రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు మైనార్టీ బాలికల గురుకులం విద్యార్థులు ఎంపికయ్యారు. నేటినుంచి ఈనెల 23 వరకు నెల్లికుదురు మండల కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన ఎం.నందిని, బి.దీక్ష, ఎస్.ఆఫ్రిన్, విష్ణుప్రియ పాల్గొనన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని పాఠశాలలో ప్రిన్సిపాల్ పసునూరి వనజ విద్యార్థులను సత్కరించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.ఉమ, కల్యాణిలను ప్రిన్సిపాల్ అభినందించారు.

ర్యాగింగ్ చేస్తే సహించేది లేదు

గార్ల: సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేస్తే సహించేది లేదని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజకుమారి సూచించారు. శనివారం గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎడ్ల అప్పయ్య, చాంప్లా, జోగ్యానాయక్, వేముల రవీందర్, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్



తొర్రూరు రూరల్: ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని మండలంలోని అమ్మాపురం గ్రామంలో శనివారం నిర్వహించి, గ్రామంలోని ఆలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన రహదారులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్, రంగు రాములు, గట్టు రాంబాబుగౌడ్, పైండ్ల రాజేష్, బొచ్చు సురేష్, సిరిపాటి విశాల్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

కురవి: లంబాడీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని లంబాడీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి(జేఏసీ) వైస్ చైర్మన్ గుగులోత్ కిషన్ నాయక్, కన్వీనర్ గుగులోత్ బీమానాయక్, రమేష్ నాయక్ తెలిపారు. శనివారం మండలంలోని బలపాల శివారు లింగ్యా తండాలో ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మంగీలాల్ నాయక్, హత్తిరాంనాయక్, రవీందర్ నాయక్, రాందాస్ నాయక్ పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి



మరిపెడ: ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో శనివారం స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సుతోపాటు స్పెషల్ క్యాంపు నిర్వహించారు. డిప్యూటీ జిల్లా ఆరోగ్య శాఖ అధికారి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు.

దంతాలపల్లి: మహిళలు తమ ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కవిత అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వస్థ్ నారి సశక్తి కార్యక్రమంలో భాగంగా మహిళల గర్భకోశ వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో గైనకాలజిస్ట్ కీర్తి, వైద్యులు శ్రీనివాస్, సీహెచ్ఓ సంజీవరావు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

సంతోషంగా నిర్వహించుకోవాలి

దంతాలపల్లి: బతుకమ్మ పండగను ప్రజలు సంతోషంగా నిర్వహించుకోవాలని జానపద కళాకారిణి జెట్టి కనకవ్వ అన్నారు. మండలకేంద్రంలో అక్షర ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆమె మహిళలతో ఆడుతూ పాడుతూ సందడి చేశారు.

పాఠశాలల్లో బతుకమ్మ సందడి

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయానికి అద్దం పట్టే బతుకమ్మ పండుగ సందర్భంగా శనివారం పాఠశాలల్లో ముందస్తు వేడుకలను నిర్వహించారు. విద్యార్థినులు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: గుమ్ముడూరు బాలికల పాఠశాలలో..



మహబూబాబాద్ రూరల్: కంబాలపల్లిలో పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



కురవి: బలపాల ప్రాథమిక పాఠశాలలో..



గూడూరు: లక్ష్మీపురం పాఠశాలలో..



తొర్రూరు మండలంలోని అరిపిరాల స్కూల్‌లో..



డోర్నకల్: సెయింట్ ఆగ్నేస్ పాఠశాలలో..



మరిపెడలో..



గార్ల: డిగ్రీ కళాశాలలో..



నెల్లికుదురు: నర్సింహులగూడెంలో..



బయ్యారంలో..



కేసముద్రం: వివేకవర్ధిని పాఠశాలలో..

న్యాయ సేవా కేంద్రాన్ని వినియోగించుకోవాలి

నెల్లికుదురు: సమస్యల సత్వర పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన న్యాయసేవా సలహా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి దామెర ధీరజ్ కుమార్ అన్నారు. సంస్థ ఆదేశాలతో మండల న్యాయ సేవాసంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో న్యాయసేవా సలహా కేంద్రాన్ని శనివారం జడ్జి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కేంద్రం ద్వారా భూవివాదాలు, కుటుంబ సమస్యలు, చిన్నచిన్న తగాదాలు పరిష్కరించుకోవచ్చన్నారు.



మాట్లాడుతున్న జడ్జి ధీరజ్ కుమార్

కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీను, రామకృష్ణ, ఎస్సై చిర్ర రమేష్ బాబు, ఎంపీడీఓ సింగారపు కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

నెహ్రూసెంటర్: మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు కేటాయించాలని ముస్లిం సంఘాల జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అహ్మద్ ఖాన్ తెలిపారు. ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన పథకానికి రూ.30కోట్లు మాత్రమే కేటాయించాడం సరికాదన్నారు.

పనిభారం తగ్గించాలి

నెల్లికుదురు/నర్సింహులపేట: కేజీబీవీలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది పనిభారం తగ్గించాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. ఈమేరకు ఈనెల 22న చలో స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనరేట్‌ను జయప్రదం చేయాలని శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎండీ షరీఫ్, శ్రీలత, స్వరూప, జ్యోతి, సృజన పాల్గొన్నారు.

లంబాడీలపై కుట్రలను తిప్పికొట్టాలి

గూడూరు: లంబాడీల చరిత్ర తెలియని కొంతమంది వ్యతిరేక శక్తులు చేసే కుట్ర కుతంత్రాలను లంబాడీలు ఐక్యతగా ఉండి తిప్పికొట్టాలని లంబాడ జేఏసీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ అజ్మీర వెంకట్‌నాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంతమంది వ్యతిరేకులు రాజకీయ, స్వలాభం కోసం లంబాడీలపై తప్పుడు ప్రచారం చేస్తూ, ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నారన్నారు. అలాంటి కుట్రలను తిప్పికొట్టేందుకు ఈనెల 28న మానుకోట జిల్లా కేంద్రంలో శాంతియుత ర్యాలీతోపాటు ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. సభను విజయవంతం చేసేందుకు లంబాడీలు రాజకీయాలకు అతీతంగా ఏకమై వేల సంఖ్యతో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్, ఎల్ జేఏసీ నాయకులు బానోతు భాస్కర్, మంగు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకట్‌నాయక్

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం



తొర్రూరు: మాసోత్సవాల్లో పాల్గొన్న ఏసీడీపీఓ, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు

తొర్రూరు: పోషకాహారంతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఏసీడీపీఓ జి.విజయలక్ష్మి అన్నారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా శనివారం డివిజన్ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-3, భగత్‌సింగ్ నగర్‌లోని మహిళా సంఘాల ప్రతినిధులకు వంటలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, ఫిరోజా, సుకన్య, సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారంతో పిల్లలు, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని సూపర్‌వైజర్ విజయకుమారి అన్నారు. మండలంలోని గోవిందాపురం సెక్టార్ దుబ్బగూడెం అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం పోషణ మాసోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో టీచర్లు తిరుపతమ్మ, రామకళ, ఏఎన్ఎం అఖిల, ఆశ జయమ్మ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి సేవాభావం కలిగి ఉండాలి

నెల్లికుదురు: ప్రతి విద్యార్థి సేవాభావం కలిగి ఉండాలని అప్పుడే భవిష్యత్‌లో ఉన్నతస్థాయితో ముందుకు సాగుతారని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి సీహెచ్ మాదార్ విద్యార్థులకు సూచించారు. మండలంలోని రామన్నగూడెం గ్రామంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్ప కుంట్ల అనిల్, హెచ్ఎం సోమయ్య, అధ్యాపకులు. తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారి మాదార్

ముగిసిన బొడ్డెమ్మ వేడుకలు

నెల్లికుదురు/గూడూరు: పోయిరా బొడ్డెమ్మ.. పోయిరావమ్మా అంటూ.. మహిళలు బొడ్డెమ్మ వద్ద ఆడుతూ పాడుతూ శనివారం బొడ్డెమ్మకు వీడ్కోలు పలుకుతూ చెరువుల్లో నిమజ్జనం చేశారు.



నెల్లికుదురు: బొడ్డెమ్మ ఆడుతున్న మహిళలు

సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మహబూబాబాద్: మున్సిపాలిటీలో నెలకొన్న వీధిదీపాల సమస్యను పరిష్కరించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో మేనేజర్ శ్రీధర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. వీధి దీపాల నిర్వహణ సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో పారిశుధ్య పరిస్థితి దారుణంగా ఉందని దాంతో పందుల సంఖ్య విపరీతంగా పెరిగిందన్నారు.. కాల్వలు శుభ్రం చేయకపోవడంతో మురుగు నిల్వ ఉండి దోమల సంఖ్య పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్, అశోక్, మహమూద్, ప్రవీణ్, పాల్గొన్నారు.

బతుకమ్మఘాట్‌ను ఏర్పాటు చేయాలి

మున్నేరు వాగు వద్ద బతుకమ్మ ఘాటును ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సూర్నపు సోమయ్య డిమాండ్ చేశారు. సీపీఎం వన్ టౌన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో మేనేజర్ శ్రీధర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రావుల రాజు, భాగ్యమ్మ, యాకయ్య, శ్రీను, సుధాకర్, కుమార్ పాల్గొన్నారు.

రైతుల సౌలభ్యం కోసమే విక్రయ కేంద్రం

కురవి: రైతుల సౌలభ్యం కోసం ఎరువులు, విత్తనాల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించినట్లు మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ అన్నారు. శనివారం ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్ ఆదేశాల మేరకు కాంపల్లి సొసైటీ పరిధిలోని సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామంలోని స్టేజీ వద్ద ఎరువులు, విత్తనాల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. కొత్తూరు(సీ), కందికొండ, సూదనపల్లి, చింతపల్లి గ్రామాల రైతులు యూరియా, విత్తనాలు తీసుకొచ్చేందుకు దూరంలో ఉన్న కాంపల్లికి వెళ్లాల్సి వస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతుల ఇబ్బందులను విప్ డాక్టర్ రాంచంద్రునాయక్ దృష్టికి తీసుకెళ్లగా ఉన్నతాధికారులతో మాట్లాడి విక్రయకేంద్రాన్ని మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఓ చాయారాజ్, కాంపల్లి సొసైటీ సీఈఓ శ్రీమాన్, సీరోలు ఎస్సై సంతోష్, మండల అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న చైర్మన్ సుధాకర్

తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు



మాట్లాడుతున్న మధుకర్‌రెడ్డి

బయ్యారం: సొసైటీ చైర్మన్‌గా కొనసాగిన తనపై కొన్ని పార్టీలకు చెందిన వారు చేస్తున్న తప్పుడు ఆరోపణలు తగదని ఆ ఆరోపణలను రుజువు చేయాలని సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కోదండ రామచంద్రస్వామి ఫంక్షన్ హాల్‌లో శనివారం ఆయన మాట్లాడారు. సహకారశాఖ రాష్ట్ర వ్యాప్తంగా తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా బయ్యారం సొసైటీ పాలకవర్గంను రద్దు చేశారన్నారు. దీనిని వక్రీకరించి బీఆర్ఎస్, బీఆర్ఎస్, బీజేపీ కనుసన్నల్లో కొందరు కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేయటం సరికాదన్నారు. సొసైటీలో తాను అవినీతి చేసినట్లు పేర్కొంటున్నారని ఈ విషయంపై బహిరంగ చర్చలో నిరూపించాలన్నారు. ఇలాంటి ప్రచారంను ప్రజలు నమ్మొద్దన్నారు. ఈ సమావేశంలో ఇల్లెందు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రావు, వి.శ్రీనివాస్, కె.శ్రీనివాస్, భిక్షం పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నెహ్రూసెంటర్: బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా గారె కోటేశ్వర్‌రావు, తాడబోయిన శ్రీశైలం, కోశాధికారిగా కొండా ఉప్పలయ్య ఎన్నికయ్యారు. సీఐటీయూ కార్యాలయంలో శనివారం కమిటీని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా కూరపాటి వెంకన్న, ఎండీ ఉస్మాన్, రాపోలు వీరన్న, అంకుష్, యాకన్న, ముల్క మురళీ, సుధాకర్, రాము, శ్రీను కమిటీలో ఉన్నారు. కార్మిక సంక్షేమ బోర్డును ప్రైవేటు సంస్థలకు అప్పగించడాన్ని నిరసిస్తూ ఈనెల 23వ తేదీన కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నా కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సంక్షిప్త సమాచారం

వేతనాలు పెంచాలి

కొత్తగూడ: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న రోజువారి కూలీల వేతనాలను పెంచాలని తుడుందెబ్బ జిల్లా నాయకుడు సందీప్ డిమాండ్ చేశారు. శనివారం కూలీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు.

బస్సు సర్వీసు నడపాలి

డోర్నకల్: మహబూబాబాద్ డిపో నుంచి డోర్నకల్ మీదుగా కొత్తగూడెం వరకు ఆర్టీసీ బస్సు సర్వీసు నడపాలని మాజీ ఎంపీపీ దేవర వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు మహబూబాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్, ఆర్ఎం వరంగల్, టీఎస్ ఆర్టీసీ ఎండీ, ప్రభుత్వ విప్‌కు వినతి పత్రాలు పంపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ ప్రాంతంలో అనేకమంది కొత్తగూడెం, ఇల్లెందు, భద్రాచలం, మణుగూరు ప్రాంతాలతో అనుబంధం ఉన్నందున డోర్నకల్ మీదుగా ఇల్లెందు, కొత్తగూడెం, భద్రాచలంకు బస్సులు నడపాలని కోరారు.

ప్రజాసేవలో ముందుండాలి

తొర్రూరు రూరల్: ప్రజాసేవ కార్యక్రమాలను చేపట్టడంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ముందు వరుసలో ఉండాలని మదర్ వలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు సిరికొండ విక్రమ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుల్తానా, బరిగెల నారాయణ, ప్రతినిధులు అరుణ్, రాధిక పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చిన్నగూడూరు: ఆపదలో ఉన్న పేదలకు సీఎంఆర్ఎఫ్ వరంలాంటిదని డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు. శనివారం మండలంలోని ఉగ్గంపల్లి జీపీ ఆవరణలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మూల మురళీధర్ రెడ్డి, మారబోయిన వెంకటేశ్వర్లు, దాసరి రాజు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

కేసముద్రం: మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి, సేవ పక్వాడ మండల కన్వీనర్ బోగోజు నాగేశ్వరాచారి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను శనివారం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పాదిల నర్సింహారెడ్డి, మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేశ్, లెంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సమగ్ర విచారణ జరపాలి

గూడూరు: కేజీబీవీ నుంచి తరలిన బియ్యం ఘటనపై అధికారులు సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్య తీసుకోవాలని డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి సాయికుమార్, గుగులోతు సుర్యప్రకాశ్ డిమాండ్ చేశారు. మండలంలోని బ్రాహ్మణపల్లి కేజీబీవీలో శనివారం డీఎస్ఎఫ్ఐ ప్రతినిధులు పాఠశాలలో విద్యార్థులతో కల్సి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వీరేష్, నరేష్, సురేష్, ఈశ్వర్ పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

నెహ్రూసెంటర్: ఈనెల 23వ తేదీన జిల్లా కేంద్రంలో జరగనున్న ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో శనివారం సంఘ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేయాలి



తొర్రూరు: నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లం అశోక్, ఎండీ యాకూబ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులోని డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద బతుకమ్మ ఆడి మహిళలు నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు డొనుక దర్గయ్య, జమ్ముల శ్రీనివాస్, కుర్ర వరలక్ష్మి, శోభారాణి, అమీనా పాల్గొన్నారు.

డోర్నకల్‌లో భారీ వర్షం

డోర్నకల్: డోర్నకల్‌తోపాటు పలు గ్రామాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. రెండు గంటలపాటు ఏకధాటిగా వర్షం పడటంతో వీధులు జలమయమయ్యాయి. మెయిన్‌రోడ్డు, బ్యాంక్ స్ట్రీట్, రైల్వేస్టేషన్ సెంటర్, కుందోజువారి వీధి తదితర ప్రాంతాల్లో భారీ వర్షంతో రోడ్లపై వరదనీరు చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

గార్ల: మండలంలోని అంజనాపురం గ్రామానికి చెందిన గూగులోత్ రాములుకు చెందిన సెల్‌ఫోన్ కొన్ని రోజుల క్రితం చోరీకి గురికావడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ యాప్ ద్వారా పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను కానిస్టేబుల్ శ్వేత గుర్తించారు. శనివారం బాధితుడికి ఎస్సై రియాజ్‌పాషా అప్పగించారు.

రక్తదాన శిబిరం

కేసముద్రం: మున్సిపాలిటీ కేంద్రంలోని లక్ష్మీసాయి గార్డెన్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, ధన్నసరి పీఏసీఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణులు రక్తదాన శిబిరాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రావుల మురళీ, వసంత రావు, అయూబ్‌ఖాన్, వెంకన్న పాల్గొన్నారు.

ఇంట్లో చోరీ

నర్సింహులపేట: మండలంలోని రామన్నగూడెం గ్రామంలో శనివారం గొడిశాల రమేష్ ఇంట్లో పట్టపగలు చోరీకి పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. రమేశ్ ఇంటికి తాళం వేసి పనులకు వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న 5తులాల బంగారం, రూ.5వేల నగదు ఎత్తుకెళ్లారు. బాధితుడు రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెంకన్న తెలిపారు.

రేపటినుంచి క్రికెట్ లీగ్ టోర్నమెంట్

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలస్థాయి సీజన్-1 దామ్యతండా ప్రీమియర్ క్రికెట్ (టెన్నిస్ బాల్) లీగ్ టోర్నమెంట్ ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని ఆర్గనైజర్లు నరేందర్, సాయి, మనోహర్, నరేష్ శనివారం తెలిపారు. ప్రథమ బహుమతి రూ.20వేలు, ద్వితీయ రూ.10వేలు ట్రోఫీ అందజేస్తున్నారని తెలిపారు. వివరాలకు 95737 73335, 63029 29240, 97019 97145, 99088 97754 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

పోలీసుల పర్యవేక్షణలో యూరియా పంపిణీ

మహబూబాబాద్ రూరల్: గ్రామాల్లో యూరియా పంపిణీ ప్రక్రియను శనివారం వివిధ శాఖల అధికారులు సందర్శించి పర్యవేక్షించారు. డీఎస్పీ తిరుపతిరావు పర్యవేక్షణలో టౌన్, రూరల్ సీఐలు మహేందర్ రెడ్డి, సర్వయ్య, పోలీసు సిబ్బంది బందోబస్తు మధ్య యూరియా పంపిణీ చేశారు.

కొత్తగూడ: మండలంలో ఎస్సై రాజ్‌కుమార్ బందోబస్త్ నిర్వహిస్తుండగా పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు యూరియా పంపిణీ చేశారు.

డోర్నకల్: మండలంలో వ్యవసాయ అధికారి మురళీమోహన్, పీఏసీఎస్ సీఈఓ సతీష్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు చంద్రమౌళి, ఉపేందర్ ఎరువుల పంపిణీని పర్యవేక్షించారు.

బయ్యారం: మండలంలో 5కేంద్రాల్లో 1443 బస్తాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ నాగరాజు, ఏఓ రాజు, గార్ల-బయ్యారం సీఐ రవికుమార్, ఎస్సై తిరుపతి పాల్గొన్నారు.